# ఉద్యోగధర్మం

ఓగేటి శివరామకృష్ణ

★

విశాలరావు ఫిర్కా సప్లయ్ ఇనస్పెక్టరుగా చేసినపని యింతా అంతా అని చెప్పటానికి వీల్లేదు. అతడు కాబట్టి ఆవిధంగా రాత్రింబవళ్ళు కష్టపడి- ప్రాణాలుసయితం 'త్యజించి- ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాడని- యెరుగున్నవాళ్ళంతా అనుకొంటూ ఉంటారు

లేకపోతే ఫిర్కా సప్లయ్ ఆఫీసరులాంటి కొంచెం పెద్ద ఉద్యోగం లభ్యమయినప్పుడు- సమయంలో వచ్చేవాళ్ళ రాళ్ళూ రాబట్టుకొని మూట కట్టుకోటానికి ప్రయత్నించకుండా- తానూ ప్రభుత్వం- ఒకే ఒకటిగా తలపోస్తూ- రాత్రింబవళ్ళు పనిచెయ్యట మేమిటీ—పనిచెయ్యటం సంగతి అలాగుంచండి—ప్రతివిషయాన్ని స్వయంగా పరిశీలించటమేమిటి?

విశాలరావు, విశాలహృదయం గలవాడని ఊరంతా ఊహించవచ్చు. అతనిలో ఆదేలోటు అయింది. విశాలహృదయం ఉన్నవాడయితే— యింకా క్రిందమెట్లమీదే తిరుగులాడుతూ యుండేవాడేమో! ఖర్మం కలిసిరావటంవల్ల చదువు స్కూలుఫైనలుతో పూర్తయింది కానీ—అదే ఏ గ్రాడ్యుయేటో అయివుంటేనా?— ఇంక చెప్పవల్సిందేమిటి?— అతడే యీపాటికి యే తహశీల్దారో, ఏ ఆర్, డి, ఓ అయివుండేవాడు! కాని—

విశాలరావు విశాలహృదయంగలవాడు కాదని యింతకుముందే చెప్పాను అందువల్లనే బీదప్రజానీకంయొక్క మొర అతడికి ఏవిధంగానూ రుచించలేదు. సరిగదా వారికతడు చేసినదంతా అపకారమే!

రైలుబళ్ళు వచ్చేవేళల్లా సక్రమంగా రైలు దగ్గరకు వచ్చేవాడు— స్టేషను పరిసరాలన్నీ గాలించేవాడు. సోలడు బియ్యంమూటనుంచి, బస్తాల బస్తాలవరకూ ఉన్నమూటలన్నీ ఒక పోగుపెట్టించేవాడు, వాళ్లు లబలబ మొత్తుకొంటుంటే— గుండెలు కరిగేలా యేడుస్తుంటే విశాలరావు పాషాణహృదయంతో "చేసింది తెలివితక్కువయినప్పుడు, లబో, దిబో అంటే ప్రయోజనమేమిటి. చేసినఖర్మం అనుభవించక తప్పదు" అంటూండేవాడు.

విశాలరావును యేదో విధంగా మాయలోవేసి మూటలెత్తుకుపోదామని ప్రయత్నించేవారు వాళ్లు. పావులా, బేడ మొదలు . పదిరూపాయల కాగితంవరకూ, తీసుకోవలసిందని ప్రాధేయపడుతూ వానిముందు నిలబడి యుండేవి. కాని విశాలరావు అలా కక్కుర్తిపడే మనిషి కాదు—

'మీకు మరి మాటలు నాస్తి— మరియిక జాగర్తగా మసులుకోండి' అని ఉచ్చరించేవాడతను.

బ్రతిమాలుకొనే వారు; మరేమో చేసేవారు. కన్నెపడుచులు, వారు జానెడుపొట్టకోసం కన్నుకొట్టి యేమో చేయబోయ్యేవారు

విశాలరావు చలించేవాడు కాదు, "ఇక్కడి బియ్యం, అక్కడకు తీసుకొని వెళ్ళటం, విక్ర

యించటం, ఇక్కడవాళ్ళను రొడ్పించటం, మీకిలాంటి శాస్తి జరిగితీరవలసిందే?" అనేవాడతను.

ఎన్నెన్నో బస్తాలధాన్యం, తనఉద్యోగకాలంలో (సుమారు అయిదువందల బస్తాలంట!) వాళ్ళనుండి లాక్కొని, ప్రభుత్వ కైవసం చేశాడు.

'అడిబిమ్మడ, మానోటికాడకూడు- కాళ్ళ తన్నాడు. ఆడిబిడ్డలు చావా!— ఈలాంటితిట్ల కడుపుమండి, వాళ్ళంటూంటే విశాలరావు విని విననట్లుండేవాడు.

విశాలరావు యింత జాగర్తగా తనధర్మాన్ని నిర్వర్తించుకొంటున్నాడన్న సంగతి అధికార్లకులందింది కానయితే మరి ప్రమోషనివ్వడానికి వీల్లేక (చదువు తక్కువకాబట్టి!) -అలాగే ఉంచేశారు.

ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

1583

—మేనేజరు

'సింహం' క్రింద విశాలరావును ప్రజానీకం జమకట్టాంటే- హఠాత్తుగాఅతడు పప్పులో కాలు వేశాడు. ఉన్నవుద్యోగం తిరిగి చేసిన పనివల్లా పడినకక్కుర్తివల్ల; గుమస్తారూపంలోనికి మారు పొందింది. అతడు, చేసినపని, పడినకక్కుర్తి ఏమంటే—.

విశాఖ జిల్లాలోవున్న తన బంధువుల యింటికి ఒకానొక సమయంలో, తానువెడుతూ, కూడా అక్కడబియ్యం కరువవటంవల్ల, నాలుకుంచాలు, కూడాతీసుకొని పోయాడు. అతడి అదృష్టం అనండి. దురదృష్టం, అనండి. దొంగనుపట్టుకోనుటకు దొంగయే కావలెను. అన్నసామెత అతని ముందు సార్థకత పొందింది... దిగినస్టేషన్లో ఎంత గుప్తంగా తీసుకొని పోయినా తేలిపోయాడు. పట్టుబడిపోయాడు, అయితే- సామాన్యుడా! తనహోదా,(ఫిర్కా-సప్లయి ఇనస్పెక్టరు) తెలుపుకొంటూ, వినయం, సోదరభావంలో వదలివేయవల్సిందని దయతో జాలికలిగేలా కోరాడు.

తనకన్నా కఠోరహృదయం గలవాళ్ళు మరి కొంతమంది ఉంటారని అతనెప్పుడూ ఊహించలేదు. బ్రతిమాలాడు, బామాలాడు, డబ్బుచూపించాడు, ప్రయోజనం లేకపోయింది. పైగా తానూ ఒక వుద్యోగినే అనిచెప్పటం మరింత కోపముంచింది. హోదాసహితం గుర్తుంచుకొని, జన్మశత్రువుక్రింద విశాలరావును గుర్తుంచుకొని విషయాల్ని వివరంగా, పైకిపంపడం తోటే, చేసిన తెలివితక్కువపనికి, క్షమాపణపత్రం కోరుతూ, తిరిగి కిందిమెట్లమీదకు దింపుతూ, జాగర్తగా మసులుకోవలసిందని హెచ్చరించారు అధికారులు. విశాలరావు తిరిగి గుమస్తాఅయ్యాడు చావుతప్పి కన్నులొట్టయినట్లుగా, ఆపడిన కక్కుర్తి మూలకంగా!